# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 295 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 21 జూన్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


# మెట్రో కోసం రైల్వే మంత్రిని కలుద్దాం

## 22, 23 తేదీల్లో ఢిల్లీలోనే ఉంటానన్న సీఎం



- వెంటనే కలసి సమస్య పరిష్కారానికి కృషి చేద్దాం
- కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ రాసిన సీఎం రేవంత్

**హైదరాబాద్, జూన్ 20 నమస్తే ఉదయం)** హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ పొడిగింపు అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో బహిరంగ లేఖ రాశారు. మెట్రో పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం సహకారం కావాలని అన్నారు. మెట్రో ఫేజ్-2, ఎల్ అండ్ టి ఫైనాన్సింగ్‌పై చర్చకు సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీకి సమయం కేటాయించాలని సీఎం రేవంత్ కోరారు. ఇద్దరం కలిసి రైల్వే మంత్రిని కలుద్దామని ప్రతిపాదించారు. సంబంధిత ఒప్పందాల పత్రాలతో సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తెలంగాణకు హైదరాబాద్ మెట్రో కీలక మౌలిక వసతి ప్రాజెక్టని ఈ సందర్భంగా లేఖలో సీఎం పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పెండింగ్ అంశాలకు త్వరితగతిన పరిష్కారం అవసరమని చెప్పుకొచ్చారు. కాగా, ఈనెల 16వ తేదీన కూడా హైదరాబాద్ మెట్రో రైలు అంశంపై కిషన్ రెడ్డికి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి ఏ మీటింగ్ కైనా తాను సిద్ధమేనని రేవంత్ అన్నారు. రైల్వే మంత్రితో వీలైనంత త్వరగా సమావేశం ఏర్పాటు చేయించాలన్నారు. ఆ సమావేశానికి సంబం ధించి కిషన్ రెడ్డి పిలుపు కోసం తాను ఎదురు చూస్తానని పేర్కొన్నారు. ఇందుకు ఆయనతో వ్యక్తిగత భేటీకీ సిద్ధమేనని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.



### ఒడిషాలో ₹47 వేల కోట్లతో

# అభివృద్ధి పనులు

## రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మోడీ ప్రకటన

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలసి ప్రారంభించిన ప్రధాని
- ముర్ము స్వగ్రామం పహాడ్‌పూర్‌ను సందర్శించిన మోడీ
- అభివృద్ధి చేసి సోలార్ విలేజ్‌గా మారుస్తామని ప్రకటన

**భువనేశ్వర్, జూన్ 20 నమస్తే ఉదయం)** ఒడిషా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో జరిగిన 'వికాస్ రా ధారా, ఒడిశా సారా' బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సర్వతోముఖాభివృద్ధి కోసం దాదాపు రూ.47,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం రోజే ఈ కార్యక్రమం జరగడం విశేషం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం సందర్భంగా ఆమె స్వగ్రామమైన పహాడ్‌పూర్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ గ్రామాన్ని వేగంగా అభివృద్ధి చేసి 'సోలార్ విలేజ్'గా మారుస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌరశక్తి అందుతుంది. ఒడిశాలోని ప్రసిద్ధ కోణార్క్ సూర్య దేవాలయానికి ఉన్న గుర్తింపు తరహాలోనే, పహాడ్‌పూర్ గ్రామం కూడా ప్రపంచపటంలో పునరుత్పాదక ఇంధన కేంద్రంగా సరికొత్త గుర్తింపును పొందుతుందని ప్రధాని పేర్కొన్నారు. ఒడిశాలోని సహజ వనరులను ఆర్థిక అవకాశాలుగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పారిశ్రామిక వృద్ధి జరుగుతోందని, అంతర్జాతీయ, దేశీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో 'ఉత్కర్ష్ ఒడిశా' ప్రచారం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు. కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా వారిని సాధికారత వైపు నడిపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. గిరిజన పిల్లలకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ స్కూళ్లను ప్రారంభించామని తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి పహాడ్‌పూర్ గ్రామంలోని 'సంతాలీ జాహిరా', 'హో జాహిరా' అనే పవిత్ర వనాలలో సంప్రదాయ పూజలు, ఆచారాలు నిర్వహించి దేశ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ప్రస్తుతం ఒడిశాలో పండుగ వాతావరణం నెలకొందని, గత వారమే 'గాన్ పర్బ' పండుగను ఘనంగా జరుపుకున్నారని, అలాగే జగన్నాథ రథయాత్ర, బరిపడ రథయాత్ర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల మధ్య 'ప్రజాస్వామ్యం, అభివృద్ధి' అనే పండుగ కూడా ఇక్కడ నడుస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# నీట్ పరీక్ష సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు

## ఒత్తిడికి గురికావద్దన్న సీఎం రేవంత్



**హైదరాబాద్, జూన్ 20 నమస్తే ఉదయం)** నీట్ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పునర్నిర్వహిస్తున్న ఈ పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు, ఒత్తిళ్లకు గురికాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్ష రాయాలని ఆకాంక్షించారు. ఈ మేరకు సీఎం ఓ ప్రకటన విడుదల చేశారు. వైద్య విద్యలో ప్రవేశానికి ముఖ్యమైన ఈ పరీక్ష కోసం విద్యార్థులు ఎంతోకాలంగా కృషి చేశారని పేర్కొన్నారు. తమ శ్రమ, పట్టుదలపై నమ్మకం ఉంచి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నీట్ పరీక్షకు సంబంధించి తెలంగాణలో సుమారు 208 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 2.95 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన మనసుతో పరీక్ష రాయాలని సూచించారు. విద్యార్థులందరూ తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ...మిగతా 2లో




### నీట్ అడ్మిట్ కార్డుల్లో

# లోపాలు

### మహారాష్ట్ర విద్యార్థికి అరబ్ ఎమిరేట్స్ సెంటర్

### ఖంగుతిని ఎటిఎకు సమాచారం

### పొరపాటును సవరించి, కొత్త కేంద్రం అలాట్‌కు హామీ

**న్యూఢిల్లీ, జూన్ 20 నమస్తే ఉదయం)** నీట్ రీ-ఎగ్జామ్‌కు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జారీ చేసిన అడ్మిట్ కార్డులో లోపాలు బయటపడ్డాయి. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన ఓ అభ్యర్థికి.. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుధాబీలో పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై స్పందించిన ఎన్‌టీఏ.. సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపింది పరీక్షకు ఒకరోజు ముందు ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. నీట్ రీటెస్టుకు సమయం దగ్గరపడుతోన్న నేపథ్యంలో అబ్దుల్లా మహ్మద్ తాలిబ్ అనే అభ్యర్థి.. శుక్రవారం సాయంత్రం తన అడ్మిట్ కార్డును డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అందులో పరీక్షా కేంద్రాన్ని చూసి అవాక్కయ్యాడు. అబుధాబీలోని ఓ భారతీయ స్కూల్‌లో ఎన్‌టీఏ అతడికి పరీక్షా కేంద్రాన్ని కేటాయించింది. ఈ అడ్మిట్ కార్డుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. తాము ఇచ్చిన ఆప్షన్లలో అలాంటి కేంద్రం ఏదీ లేదని విద్యార్థి తండ్రి మీడియాతో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్‌టీఏ ...మిగతా 2లో

# ఓట్లు తొలగిస్తారన్న అపోహ సరికాదు

### ప్రక్షాళన చేపట్టడమే సర్ ప్రధాన ఉద్దేశ్యం

### చనిపోయిన, అడ్రస్ మారిన వారి ఓట్లు మాత్రమే తొలగింపు

### ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్, జూన్ 20 నమస్తే ఉదయం)** తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జూన్ 15 నుంచి జూన్24 వరకు సన్నాహక ప్రక్రియ జరుగుతుందని.. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫాం అందజేసే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. మిస్ అయిన వారికి ఫాం 6తో మరోమారు ఎన్యూమరేట్ ఫాం అందజేసే అవకాశం ఉందన్నారు. జులై 31న ఓటర్ల డ్రాఫ్ట్ జాబితా విడుదల చేస్తామని, జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ...మిగతా 2లో

# బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు

2

### శ్రీరాముడి చిత్రంపై చెప్పు

### నిరసనగా ఢాకాలో ... హిందువుల భారీ ర్యాలీ



# పాడి రైతుకు భరోసా

### 27 లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు

పాడి రైతులకు బకాయిల్లేని చెల్లింపులు లాభసాటిగా తెలంగాణ పాడి పరిశ్రమ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి 2





# పాడి రైతుకు భరోసా

హైదరాబాద్, జూన్ 20 నమస్తే ఉదయం)

రాష్ట్రంలో పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీనం సాగిస్తున్న రైతులను ఆదుకోవడంతో పాటు విజయా డైరీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రజాప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని పాడిపరిశ్రమను ఆదుకోవాలని, పాల ఉత్పత్తులపై ఆధారపడిన వారి జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రజాప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటను ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,అంగన్ వాడీ కేంద్రాలకు విజయ డెయిరీ నుంచి పాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంంలో డిప్యూటీ సీఎంతో పాటు పశుసంవర్ధక శాఖా మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో పాల వినియోగం, సేకరణ, రైతులకు చెల్లించాల్సిన బిల్లులపై లోతైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పాల వినియోగం, కొత్తగా ప్రభుత్వం ప్రకటించిన మేరకు వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న 27 లక్షల మంది విద్యార్థులకు పాలను అందించే అంశంపై అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం పాల ఉత్పత్తికి సంబంధించి ఖచ్చితమైన లెక్కలు తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పాలిచ్చే పశువుల అసలు సంఖ్యను గుర్తించాలని ఆదేశించారు. పాలిచ్చే పశువుల ద్వారా వస్తున్న వాస్తవ ఉత్పత్తిని లెక్కగట్టి సమగ్ర నివేదికను తదుపరి సమావేశంలో ఇవ్వాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు. సేకరించే పాల ధరపై స్పష్టమైన విధానం ఉండాలన్నారు. రైతులకు బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే పాలకు సంబంధించిన బిల్లులను సంక్షేమ శాఖలు నేరుగా ఆయా విభాగాలకే బదిలీ చేయాలని చెప్పారు. దీనివల్ల రైతులకు ఎలాంటి బకాయిలు ఉండవని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పాడి పరిశ్రమ మీదే ఆధారపడతారని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో పాడి రైతులకు సమయానికి డబ్బులు చెల్లిస్తే.. వారి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుంది.. డైరీకి నమ్మకంతో పాలు పోస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చేందుకు, పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచేందుకు ఆధునిక పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు. రైతులకు వ్యవసాయం పైనే కాకుండా, పాడి పరిశ్రమ ద్వారా అదనపు జీవనోపాధి కల్పించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.

# బంగ్లాదేశ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు

ఢాకా, జూన్ 20 నమస్తే ఉదయం)

బంగ్లాదేశ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగాయి. శ్రీరాముడి చిత్రంపై చెప్పు ఉంచి తమ మతవిశ్వాసాలను అవమానించారంటూ రాజధాని ఢాకాలో హిందువులు కాగడాలు, కొవ్వొత్తులతో శుక్రవారం రాత్రి భారీ ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున నినదించారు. ఉత్తర గాయిబంద జిల్లాలో శ్రీశ్రీ రాధాగోవింద దేవాలయ కమిటీ 81 అడుగుల శ్రీరాముడి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు రంగంలోకి దిగింది. అయితే, అతివాదుల నుంచి బెదిరింపులు రావడంతో కార్యక్రమం వాయిదా పడింది. ఈ నేపథ్యంలో తాజాగా కొందరు అవమానకర చర్యలకు దిగడంతో పరిస్థితి మరోసారి ఉద్రిక్తంగా మారినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో ఢాకాలో వేల మంది హిందువులు నిరసనకు దిగారు. పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో జై శ్రీరామ్ అని నినదిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి తరలి రావాలన్న హిందూ మహాజ్యోత్ సంస్థ పిలుపు మేరకు శుక్రవారం సామాన్య ప్రజలు, ఇతర హిందూ సంఘాలు షహబాగ్ కూడలికి పెద్ద సంఖ్యలో వచ్చారు. అక్కడి నుంచి నేషనల్ ప్రెస్ క్లబ్ వరకూ ర్యాలీగా వెళ్లారు. ప్రెస్‌క్లబ్ ముందు భారీ మానవహారంతో నిరసన తెలిపారు. మరికొంత మంది ఢాకా రిపోర్టర్స్ యూనిటీ భవనం ముందు నిరసన చేపట్టారు. రంగపూర్‌లో నిరసన తెలిపిన వారిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. మైనారిటీలు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉంటోందని నిరసనకారులు ఆరోపించారు. తమ మతవిశ్వాసాలను అవమానించిన వారిని 72 గంటల్లోగా అరెస్టు చేయాలని అల్టిమేటమ్ జారీ చేశారు. లేని పక్షంలో నిరసనలు మరింత తీవ్రమవుతాయని హెచ్చరించారు.

# ఓట్లు తొలగిస్తారన్న అపోహ సరికాదు

మొదటి పేజీ తరువాయి

సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు సీఈవో వెల్లడించారు. ఓటరు జాబితాలో ప్రస్తుతం ఎక్కడ ఓటు ఉందో అదే అడ్రస్‌కు ఎన్యూమరేషన్ ఫాం వస్తుందని సీఈవో తెలిపారు. ఆ అడ్రస్‌లో ఓటరు లేకపోతే అతని ఓటు అక్కడ తొలగించబడుతుందన్నారు. ప్రస్తుతం ఉంటున్న అడ్రస్‌తో మళ్లీ ఓటరు ఫాం8తో ఓటును ఎన్‌రోల్‌మెంట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. సర్ ప్రధాన ఉద్దేశం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడమని.. ఓటర్లను తొలగించడం కాదని స్పష్టం చేశారు. 24 ఏళ్లుగా ఇక్కడ ఓటర్ జాబితా ప్రక్షాళన జరగలేదన్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది మృతి చెంది ఉంటారని.. కొందరు వలస వెళ్లి ఉంటారని తెలిపారు. వాటన్నింటినీ సరి చేయడమే సర్ ఉద్దేశమని చెప్పారు. ఇందులో రాజకీయ ప్రేరేపితం ఏమీ ఉందన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పౌరునికి ఎన్యూమరేషన్ ఫాం ఇస్తారని తెలిపారు. కులం, మతంతో సంబంధం లేకుండా అందరికీ ఫాం ఇస్తారన్నారు. ఎన్యూమరేషన్‌లో ముస్లిం, హిందూ అనే వ్యత్యాసం ఉండదని చెప్పారు. ఒక వర్గం ఓట్లు తొలగిస్తారనే ఆందోళన అవసరం లేదని సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.

# నీట్ అడ్మిట్ కార్డుల్లో లోపాలు

మొదటి పేజీ తరువాయి

దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం 4 గంటల్లోపు కొత్త అడ్మిట్ కార్డు జారీ చేస్తామని తమకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. సమయం తక్కువగా ఉన్నందున నాగ్‌పూర్‌నే పరీక్షా కేంద్రంగా కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంఘటనతో తన కొడుకు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమస్యపై ఎన్‌టీఏ కూడా స్పందించింది. సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగినట్లు పేర్కొంది. సమస్యను పరిష్కరిస్తున్నామని.. కొన్ని గంటల్లోనే ఆ విద్యార్థికి పరీక్షా కేంద్రాన్ని కేటాయిస్తామని స్పష్టంచేసింది. కాగా.. అడ్మిట్ కార్డులో వ్యక్తిగత వివరాలు, పరీక్ష కేంద్రాలు ఇతర ముఖ్యమైన అంశాల్లో ఏమైనా లోపాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఈసందర్భంగా ఎన్‌టీఏ అభ్యర్థులకు సూచించింది. ప్రశ్నపత్రం లీక నేపథ్యంలో రద్దయిన నీట్ ఎంట్రన్స్ పరీక్షను నేడు మరోసారి నిర్వహించనున్న విషయం తెలిసిందే. రీ-నీట్ అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకుని చూస్తే జరిగిన పొరపాటు గురించి తెలిసిందని అబ్దుల్లా మొహమ్మద్ తాలిబ్ అనే విద్యార్థి తెలిపాడు. తాను భారత్‌లో ఉంటే తన పరీక్ష కేంద్రం మాత్రం యూఏఈలో ఉన్నట్టు అడ్మిట్ కార్డులో కనిపించిందని అన్నాడు. నాగ్‌పూర్‌లో పరీక్ష కేంద్రం కోసం అతడు దరఖాస్తు చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ విషయం ఎన్‌టీఏ దృష్టికి తీసుకెళ్లగా సాంకేతిక సమస్య కారణంగా ఇలా జరిగిందని సంస్థ తెలిపినట్టు విద్యార్థి తండ్రి తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని, సవరించిన అడ్మిట్ కార్డును జారీ చేస్తామని పేర్కొన్నట్టు చెప్పారు. ఈ మేరకు ఎన్‌టీఏ నుంచి ఈమెయిల్ వచ్చిందని వెల్లడించారు.

# భాగ్యనగర్ వార్డ్‌లో సీఎంసీ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

## హెచ్‌ఎంటి హిల్స్ జలవాయు విహార్ సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం

కూకట్ పల్లి, జూన్ 20 నమస్తే ఉదయం)

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎంసీ కమిషనర్ భాగ్యనగర్ వార్డ్-244 పరిధిలోని హెచ్‌ఎంటి హిల్స్, జలవాయు విహార్ కాలనీలను శనివారం ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, పారిశుధ్యం, రహదారులు, పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై స్థానిక రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమై విస్తృతంగా చర్చించారు. కాలనీల అభివృద్ధికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్న కమిషనర్, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, సూచనలను అధికారుల సమక్షంలో పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



**భూగర్భ డ్రైనేజీ పునరుద్ధరణకు ప్రాధాన్యం**

హెచ్‌ఎంటి హిల్స్ నుండి జలవాయు విహార్ వరకు ఉన్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ చాలా కాలంగా సక్రమంగా పనిచేయకపోవడంతో మురుగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్, హైదరాబాద్ వాటర్ వర్క్స్ సివరేజ్ బోర్డు అధికారులు వెంటనే సర్వే నిర్వహించి డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని, అలాగే భీముని కుంట చెరువు వద్ద ఉన్న అవుట్‌లెట్‌ను విస్తరించే చర్యలు చేపట్టాలని సూచించారు.

**జలవాయు కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం**

జలవాయు కాలనీలోని రోడ్ నంబర్లు 3, 4, 5 ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్న కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నివాసితులు వివరించారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ సర్కిల్-51 ఇంజినీరింగ్ విభాగం ద్వారా సీసీ రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు.

**స్థానికంగా పార్కుల్లో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు**

ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించే దిశగా జలవాయు విహార్‌లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే హెచ్‌ఎంటి హిల్స్‌లోని చిల్డ్రన్స్ పార్క్‌లో కూడా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి యువత, వృద్ధులకు వ్యాయామ సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు.

**మురుగునీటి శుభ్రతకు ప్రత్యేక యంత్రం**

జలవాయు కాలనీలో తరచుగా తలెత్తుతున్న డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం సీవరేజ్ క్లీనింగ్ మెషీన్‌ను అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్, సివరేజ్ బోర్డు అధికారులకు సూచించారు. దీంతో మురుగునీటి లైన్లలో ఏర్పడే అడ్డంకులను వేగంగా తొలగించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు**

జలవాయు విహార్ కాలనీలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ డైవర్షన్ ప్రణాళికను రూపొందించాలని ట్రాఫిక్ పోలీసు శాఖకు సూచించారు. కాలనీవాసుల భద్రతతో పాటు ట్రాఫిక్ సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

**అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు**

నివాస ప్రాంతాల్లో పెరుగుతున్న అనధికార నిర్మాణాలు, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హాస్టళ్లపై కఠిన నిఘా ఉంచాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రణాళిక నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలనీల పార్కుల్లో రాలిపోయే ఎండు ఆకులను వ్యర్థంగా పారేయకుండా కంపోస్టింగ్ ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చే కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ విధానం ద్వారా పార్కుల నిర్వహణతో పాటు పర్యావరణ హిత చర్యలకు ఊతమిస్తుందని అధికారులు తెలిపారు.

**ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి**

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "కాలనీల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుంది. స్థానిక సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలి" అని పేర్కొన్నారు. ప్రజల సూచనలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా వార్డ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, వాటర్ బోర్డ్ ప్రతినిధులు, ట్రాఫిక్ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఏ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత

## రూ. 30వేల కోట్ల నిధులు విద్యాశాఖకు కేటాయించడం పట్ల హర్షం

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

కూకట్ పల్లి, జూన్ 20 నమస్తే ఉదయం)

రూ. 30వేల కోట్ల నిధులు విద్యాశాఖకు కేటాయించడం ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతని ఇస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. బాలానగర్ మండల పరిధిలోని బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన సందర్భంగా రేణుక, స్ఫూర్తి, విగ్నేష్ లకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గుర్తింపు గౌరవం విద్య ద్వారానే లభిస్తాయని పేర్కొన్నారు .అందరు విద్యార్థులు విజయమే లక్ష్యంగా విద్యలో పోటీపడి చదవాలన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, సుధాకర్ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్, రవి గౌడ్, నరసింహులు, రాజేష్, గోపాల్ చౌదరి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.




ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందచేస్తున్న నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్ గంగాధర్ లు

# నవజ్యోతి యూత్ క్లబ్ కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి సహకరించండి

బుద్వేల్, జూన్ 20 నమస్తే ఉదయం)

రాజేంద్రనగర్ లోని నవజ్యోతి యూత్ క్లబ్ కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరుకుందని, దాని స్థానంలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మించాలని యూత్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంగలారం శ్రీనివాస్, శ్యామల గంగాధర్ లు కోరారు. ఇదే విషయమై క్లబ్ సీనియర్ సభ్యులతో కలసి శనివారం మైలార్ దేవుపల్లి లో గల రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ నివాసానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. యూత్ క్లబ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగితే వివాహ కార్యక్రమాలు, వివిధ రకాల క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి ఎమ్మెల్యే ఫండ్ నుంచి నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే ను కలసిన వారిలో క్లబ్ మాజీ అధ్యక్షులు ఎస్ జగదీశ్వర్, ఎం ఎ నయీమ్, పి ఈశ్వర్, బాంద్ర పద్మారావు, కనకమామిడి ప్రవీణ్ కుమార్, నాగభూషణం, మురలీమోహన్, విశాల్, సురేశ్ లతో పాటు స్థానిక నాయకులు పలుగుచెరువు మహేశ్, ఈదులపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

## బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్ పల్లి, జూన్ 20 నమస్తే ఉదయం)

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న దాసరి బస్తీ కమ్యూనిటీ హాల్ పనులను శనివారం స్థానికులతో కలిసి బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే జరుగుతున్న పనులు అధికారుల పర్యవేక్షణలో నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిర్మాణంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే ఈ కమ్యూనిటీ హాల్‌ను నాణ్యతతో కూడిన విధంగా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి బస్తీ అధ్యక్షులు ఆదిమూల నాగేష్, ఆదేళ్ల జగదీష్, ఆకుల నర్సింగ్, ఘనసాల మహేష్, కంఠం రవి, ఘనసాల ప్రవీణ్‌తో పాటు స్థానిక నాయకులు కందుల రమేష్, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, నర్రా దేవేందర్ రెడ్డి, జల్దేవర్ ప్రేమ్ కుమార్, ముత్యాల మురళీధర్ ముదిరాజ్, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చేపట్టాలి

## కూకట్ పల్లి, బాలానగర్ మండలాల విద్యాశాఖాధికారులకి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు

కూకట్ పల్లి, జూన్ 20 నమస్తే ఉదయం)

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్, బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు అశ్వంత్ కుమార్ కూకట్ పల్లి, బాలానగర్ మండలాల విద్యాశాఖాధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలను దోచుకుంటున్నాయని, విద్యను వ్యాపార సంస్థలుగా మార్చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేనందువలన పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేరుస్తున్నారని, మౌలిక సదుపాయాలు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా హాజరు శాతం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు, జిల్లా అక్షయ్, సూర్య, పల్లపు గిరీష్, దుర్గా ప్రసాద్, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.




ప్రైవేటు పాఠశాలల బస్సుల ను తనిఖీ చేస్తున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు

# ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి


బుద్వేల్, జూన్ 20 నమస్తే ఉదయం)

రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సీహెచ్ రాజు ఆధ్వర్యంలో శనివారం హిమాయత్ సాగర్ ఎగ్జిట్ 17 వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయడం, ప్రజలలో అవగాహన పెంపొం దించడం లక్ష్యంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు సీహెచ్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా అనుమతి లేకు డ అమర్చిన సైరన్లు, హూటర్లను తనిఖీ చేసి నిబంధన లకు విరుద్ధంగా ఉన్న వాటిని తొలగించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ లాంటి పత్రాలను పరిశీలించారు. లేని వారిపై చర్యలు తీసుకున్నారు. బ్లాక్ ఫిల్మ్ ఉన్న వాహనాలపై చర్యలు తీసుకున్నారు. ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు కలిగించే హై బీమ్ లైట్ల వినియోగాన్ని తొలగించారు. గూడ్స్ వాహనాలలో ఓవర్ లోడింగ్ కలిగిన వాహనాలపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నారు. పాఠశాల బస్సు డ్రైవర్లకు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు మాట్లాడుతూ, ప్రజల ప్రాణ భద్రతే ట్రాఫిక్ పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు.

# ఆకర్షణీయం.. అంగన్‌వాడీ కేంద్రం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20నమస్తే ఉదయం)

తెలంగాణ ప్రభుత్వం పేద మధ్య తరగతి చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రీ స్కూల్స్‌లో ఉన్న మౌలిక వసతులతో పాటు అదనపు సౌకర్యాలతో కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాన్ని పూర్వ ప్రాథమిక పాఠశాలగా ఏర్పాటు చేసింది. ప్రీ ప్రైమరీ స్కూల్ ను గ్రామ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టిసారించి పాఠశాలలో కలర్‌ఫుల్ బొమ్మలు, వివిధ రకాల జంతువుల చిత్రాలు ఎంతో ఆకర్శనీయంగా తీర్చిదిద్దడంతో చిన్నారులు ఆసక్తితో విద్యనభ్యసిస్తున్నారు. అంగన్‌వాడీ ఆవరణలో రంగు రంగుల బొమ్మలతో వివిధ రకాల చిత్రాలను రూపొందించారు. వాటిలో చిన్నారులు సులువుగా





అక్షరాలు నేర్చుకునేందుకు అక్షరాలు, నంబర్‌లను సైతం గోడలపై రాశారు. ఇతర అంగన్‌వాడీ సెంటర్‌లకు భిన్నంగా కొండాపురం ఉండటంతో చిన్నారులను ఇక్కడకు పంపేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు.

**ఇంటిని మరిపించే విధంగా..**

చిన్నారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు




ఎంతో ఆహ్లాదంగా, సంతోషంగా గడుపుతున్నారు. చిన్నారులు ఇక్కడికి రాగానే ఇంటిని మరిచిపోయే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. ఆడుకునేందుకు ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. అక్షరాలను గుర్తించే విధంగా మరికొన్ని వస్తువులు ఉన్నాయి.చదువుతో పాటు ఆటలు ఇక్కడ సౌకర్యాలు చూసి చిన్నారుల తల్లిదండ్రులు




అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు దుస్తులు పంపిణీ

పిల్లలను పంపేందుకు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. పిల్లలను ఇక్కడ చేర్పిస్తే వారికి చదువుతో పాటు ఆటలు, పాటలపై ఆసక్తి పెరిగేలా ప్రత్యేక చొరవ తీసుకుంటాం.


—పవన్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్
సి.అరుణ– ప్రీప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు

# అనంత పద్మనాభస్వామి దేవాలయానికి సంబంధించిన చెరువును సంరక్షించాలి









**రాజేంద్రనగర్,జూన్20(ప్రభాత ఉదయం)**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా హైడ్రా కమిషన్ ఏర్పాటు చేసి చెరువులను కాపాడుతున్న దానికి ప్రజల నుండి ఎంతో మద్దతు లభిస్తుందని అనంత పద్మనాభ స్వామి దేవాలయానికి విచ్చేసే భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.అందులో భాగంగా అత్తాపూర్ లోని అనంత పద్మనాభ స్వామి దేవాలయానికి సంబంధించిన చెరువును కొందరు అక్రమార్కులు కబ్జాకు పాల్పడి దానిని విక్రయించి అభివృద్ధి చేయకుండా అడ్డుపడుతున్న దానిపై తీవ్రంగా మండిపడ్డారు.అయితే కొందరు వ్యక్తులు ముందుకు వచ్చి చెరువును కాపాడేందుకు ప్రయత్నిస్తున్న దానిని భూకబ్జాదారులు ఎప్పటికప్పుడు అడ్డు తగలడం చాలా విడ్డూరంగా ఉందని ఆలయ భక్తులు ఆరోపించారు.అంతేకాకుండా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఎంతో పెద్ద మనసు చేసుకొని చెరువు పరిరక్షణ కోసం ప్రయత్నించడం ఆనందం వ్యక్తం చేస్తుందని ఆలయ భక్తులు సూచించారు.అందులో భాగంగానే ఎండోమెంట్ అధికారుల చిత్ర విచిత్ర వేషధారణ..దేవాలయ ఆస్తులను కాపాడాల్సిన అధికారులలే అక్రమార్కులతో చేతులు కలిపి కోర్టులో కేసు బెంచి పైకి రాకుండా చేస్తున్న ఇరిగేషన్,ఎండోమెంట్ అధికారుల చేతివాటం అమోఘమని భక్తులు మండిపడుతున్నారు.ఎక్కడినుండో ఇక్కడికి వచ్చి దేవాలయంలో పూజలు చేసుకుని జీవనం సాగిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి ఉన్న దేవాలయ పూజారిని మోసం చేసి అతని పేరుపై ఉన్న దేవాలయ ఆస్తులను తమ పేరుపై రాసుకున్న ఘరానా మోసగాడు అనంత పద్మనాభ స్వామి పూజారి శ్రీనివాస్ కో అండ్ బ్రదర్స్ నిర్వాకం.పూర్తి వివరాల్లోకి వెళితే..రాజేంద్రనగర్ మండలం,ప్రస్తుత సర్కిల్ అత్తాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 365లో 6 ఎకరాల 2 గుంటల భూమిలో చెరువు ఉందని భక్తులు సూచించారు.చెరువుకు ఆనుకొని ఉన్న అతి ప్రాచీనమైన అనంత పద్మనాభ స్వామి దేవాలయం.అయితే గతంలో సికింద్రాబాద్ కు చెందిన ఓ పూజారి ఇదేవాలయంలో పూజలు చేసి జీవనం సాగించేవారు.దీంతో అతని వయసుపై పడటంతో కర్ణాటకకు చెందిన కొందరు దొంగ పంతులు అతని మచ్చిక చేసుకుని దేవాలయంలో పూజలు చేసి మీతో పాటు మేము ఉంటామని కల్లబొల్లి మాటలు చెప్పారు.అది నమ్మిన కురువృద్ధుడు వారికి ఆశ్రయం కల్పించాడు.అదే చనువుగా ఉన్న శ్రీనివాస్ బ్రదర్స్ బ్యాచ్ తమ చేతివాటం చూపించి తమ తండ్రిపై దేవాలయ భూములను పేరు మార్పిడి చేసి ఘరానా ముసలకు పాల్పడుతున్నారు.ఇదే క్రమంలో అనంత పద్మనాభ స్వామి టెంపుల్ చుట్టూ ఉన్న భూములను సొంత భూములుగా భావించి అమ్ముకొని రెవిన్యూ అధికారులనే తమ చుట్టూ తిప్పుకునేలాగా మార్చుకున్నారు.ఇదే క్రమంలో అనంత పద్మనాభ స్వామి దేవాలయానికి ఆనుకొని ఉన్న చెరువును ఇతరులతో కలిసి అమ్ముకోవడం జరిగింది.అయితే గత తెలంగాణ ప్రభుత్వం చెరువు అభివృద్ధి కోసం రూ.4 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేసి సుమారు 40 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు.అయితే కొందరు అక్రమంగా కొనుగోలు చేసిన భూ అక్రమార్కులు కోర్టును ఆశ్రయించి స్టేటస్కో స్టేట్ ఇచ్చి పనులు నిలిపివేయడం జరిగిందన్నారు.ఈ విషయమై ఇరిగేషన్ అధికారులను కొందరు సంప్రదిస్తే సంవత్సరం తర్వాత స్పందించి కోర్టులో కేసు వేయడం ఎంత దుర్మార్గం అని భక్తులు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా దేవాలయంలో పూజలు చేసుకుని జీవించాలి తప్ప దేవాలయ భూములు అమ్ముకొని ఎవరైనా అడ్డు చెబితే రౌడీల చేత బెదిరింపులకు పాల్పడం శ్రీనివాస్ పంతులు తెలివితేటలు మెచ్చుకోవాలని భక్తుల ఆరోపిస్తున్నారు.దీంతోపాటు గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దేవాలయనికి చెందిన చెరువు పూర్తిగా నిండి ఇప్పుడు కట్ట తెగిపోతుంది అని భయపడాదుల గురి అవుతున్నారు.చెరువు కట్ట తగ్గిపోతే అనంత పద్మనాభస్వామి దేవాలయంలోకి,అందులోనే ఉన్న గోశాల,దీనికి అనుకొని ఉన్న పాండురంగ నగర్ నీట మునగాల్సిన దుస్థితి ఏర్పడుతుందని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు కుంటలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటున్న ఈ చెరువుపై చిన్నచూపు చూపడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.అంతేకాకుండా గ్రేటర్ మున్సిపల్ అధికారులు,రెవిన్యూ,ఇరిగేషన్,హైడ్రా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయమని భక్తులు ఆరోపిస్తున్నారు.దీంతోపాటు కబ్జా చేసి అమ్ముకున్న వ్యక్తులకే ప్రభుత్వ అధికారులు అండదండలు చూపించి కోర్టులో కేసు బెంచ్ పైకి రాకుండా జాగ్రత్త పడుతున్న అధికారుల తెలివితేటలకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలని భక్తులు ఆక్రోషం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ముంపుకు గురవుతున్న అనంత పద్మనాభ స్వామి దేవాలయం చెరువును సందర్శించి మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**రాజేంద్రనగర్,జూన్20(ప్రభాత ఉదయం):**

ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని అత్యంత సమస్యగా మారిందని,నూతన భవన నిర్మాణం,అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించే విధంగా చేయాలని ఎంపీని కోరరు.ట్యాంక్ బండ్ జీహెచ్ఎంసీలోని స్టేట్ ఆఫీసులో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ను మర్యాదపూర్వకంగా వారిని కలిశారు.వెంటనే ఈ సమస్యలకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని తెలిపారు.సానుకూలంగా స్పందించిన కమిషనర్ జోనల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసి ఈ సమస్యలకు సంబంధించిన నూతన పనుల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలి

### కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ లను ఆశ్రయించండి

### జిల్లా అదనపు జడ్జి అపర్ణదేవి

### జాతీయ లోక్ అదాలత్ లో 2,988 కేసుల పరిష్కారం

**రాజేంద్రనగర్,జూన్20(ప్రభాత ఉదయం):**

పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ పడదగిన సివిల్,క్రిమినల్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలని రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా అదనపు జడ్జి అపర్ణదేవి తెలియజేశారు.ఈ నెల 16 నుంచి 20వరకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ కోర్టు భవనముల సముదాయంలో నిర్వహించారు.ఇందులో భాగంగా మొత్తం 2,988 కేసులను పరిష్కరించారు.వాటిలో రాజీ పడిన కేసులు 158,అడ్మిషన్ కేసులు 619,విద్యుత్ చౌర్యం కేసులు 72,సైబర్ క్రైమ్ కేసులు 28,డ్రంకన్ డ్రైవ్ కేసులు 2,078 పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్జిలు శ్రీనివాస్,నర్మద,నరేష్,ఉదయ్ నాయక్,రత్నకుమారి,శోభ,వేణుగోపాల్ రెడ్డి,ఏపిపిలు క్రిష్ణ మూర్తి,సంగీత,బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి,కార్యదర్శి నరసింహ చారి,లోక్ అదాలత్ సభ్యులు,శ్రీధర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్,శ్రీధర్ రెడ్డి,సుజాత,అనిల్ చారి,తులసిరామ్ నాయక్,రజనీకాంత్ గౌడ్,సోమశేఖర్,ఉష,ప్రవీణ్,సునీత,అస్మ,కోర్టు సిబ్బంది ఆషమ్ అలి,డేవిడ్, నర్సింగ్,వెంకటేష్,నరేష్ గౌడ్,న్యాయవాదులు ఇతరులు పాల్గొన్నారు.




## బోనాల ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు..

### రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి


**రాజేంద్రనగర్,జూన్20(ప్రభాత ఉదయం)**

బోనాల ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ విభాగల అధికారులు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.రానున్న బోనాల ఉత్సవాలను పురస్కరించుకొన్ని రాజేంద్రనగర్ లోని జోనల్ కార్యాలయంలో శనివారం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి,పాతబస్తీ భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షులు ఎం.మధుసూదన్ యాదవ్,కమిటీ ప్రతినిధులు,జంగమ్మెట్,చాంద్రాయణగుట్ట,బహదూర్ పురా,ఫలక్ నుమా సర్కిళ్ల పరిధిలోని పలు విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై పాతబస్తీ భాగ్యనగర్ ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ సభ్యులు,అధికారులతో చర్చించి ఊరేగింపు కొనసాగే ప్రాంతాలు,బోనాలు సమర్పించే ఆలయాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..పాతబస్తీలో వైభవంగా నిర్వహించే ఆషాడ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బోనాల పండగకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తమ పరిధిలోని అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.త్వరలో క్షేత్రస్థాయిలో ఆలయ పరిసర ప్రాంతాల్లో పర్యటించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్యలు తీసుకుంటామన్నారు.ప్రధాన ఆలయాలు,బోనాలు సమర్పించే దేవాలయాల వద్ద ప్యాచ్ వర్క్,వీధి దీపాలకు మరమ్మతులు నిర్వహించనున్నమన్నారు.ఘట్టా ల ఊరేగింపు కొనసాగే ప్రాంతాల్లో భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలనీ ఆదేశించారు.డ్రైనేజీ,పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామన్నారు.బోనాల పండగ రోజు బోనాలు సమర్పించే ప్రధాన ఆలయాలతో పాటు పలు దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ పరిధిలోని అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు.ఈ సమావేశంలో చాంద్రాయణగుట్ట,జంగమ్మెట్,ఫలక్ నుమా, బహదూర్ పురా సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు సురేందర్,పాపయ్య,మహమ్మద్ ఇష్పాక్, అరుణ కుమారి,ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ నరేందర్ గౌడ్,ఈబిడియూబిడి డిప్యూటీ డైరెక్టర్ విష్ణువర్ధన్,ఇంజినీరింగ్,ఎలక్ట్రికల్,పారిశుధ్య విభాగం,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### గోల్కొండ జిల్లా ఇంచార్జ్ బీజేపీ వై.శ్రీధర్

**రాజేంద్రనగర్,జూన్20(ప్రభాత ఉదయం)**




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అన్ని ప్రాంతాల్లో యోగ నిర్వహించాలని గోల్కొండ జిల్లా ఇంచార్జ్ బీజేపీ వై.శ్రీధర్ అన్నారు.ఈ మేరకు ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత 2014 సెప్టెంబర్ 27న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఐక్యరాజ్యసమితిలో యోగ దినోత్సవాన్ని పొందుపరిచారన్నారు.అప్పుడు 193 దేశాల ప్రతినిధులు ఆమోదించారు కాబట్టి 2015 జూన్ 21న మొట్టమొదటిసారి అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించారు.నాటి నుండి నేటి వరకు 11 సంవత్సరాలుగా ప్రపంచ వ్యాప్తంగా యోగ దినోత్సవం నిర్వహించారు.భారత సనాతన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యానికి మానసిక శారీరిక ఆధ్యాత్మిక ధార్మిక భాగంలో యోగ ఒక మహత్తర కార్యక్రమంగా భావించి రోగ రహిత భారతావని నిర్మాణం చేయడానికి అందరం కంకణ బద్ధులమై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



## రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయం..

### రూ.1.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,జూన్20(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా చేయడం జరుగుతుందని నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు.శనివారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్-11 పరిధిలోని అత్తాపూర్ డివిజన్లలో రూ.1.45 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు సీసీ రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలను ఆయన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గంలోని ప్రతి గల్లీని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని,ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.అన్ని పనులను సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని వివరించారు.ఈ పనులన్నింటినీ ఏజెన్సీల (కాంట్రాక్టర్ల) ద్వారా నాణ్యతా ప్రమాణాలతో,నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులను,కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,జీహెచ్ఎంసీ అధికారులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం


### నేడు మైలార్ దేవ్‌పల్లి, కాటేదాన్, గగన్ పహాడ్, షాపూర్‌లలో..

**రాజేంద్రనగర్, జూన్ 20(ప్రభాత ఉదయం)**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హర్షవర్ధన్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని విజయానంద్ విద్యుత్ ఫీడర్, రవి ఫుడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిదిన్నర నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సర్వీసు రోడ్డు గాలి, జి కాటేడాన్, రవి ఫుడ్స్ గాలి ప్రాంతాలు, త్రిశూల్ మెటల్ ఫీడర్, శివశక్తి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సర్వీసింగ్ గ్యాలి, పారిశ్రామిక వాడ, ఆనంద నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**కాటేడాన్ లో...**

కాటేదాన్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్రా నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉ ంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. కటేదాన్ ఫీడర్-1,2,3,4,5,6, గంగోత్రి లీడర్ పరిధిలో ఉ దయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇన్నోవా గ్లాస్ కంపెనీ, అంబికా ఫుడ్స్, రెక్స్ ఫుడ్స్, రాజ్ ఆగ్రో టెక్, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతం, కృష్ణ ప్లాస్టిక్, కల్పనా మెటల్, విశ్వకర్మ లేని, పావని అగర్వాల్ కంపెనీ ప్రాంతం, మాస్క్ కంపెనీ ప్రాంతం, బసప్ప హోటల్, చావుల ఫుడ్స్, సాగర్ గుట్కా కంపెనీ, ఏఎంసి ప్లాస్టిక్, జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్, చింటూ ఫుడ్స్, కూలర్ కంపెనీ, ఏసియన్ బేరల్, దిశా ఫుడ్ ప్రాంతం, జిఎం ఫుడ్ కంపెనీ లేన, హర్ష బేకరీ, నటరాజ్ చైర్ కంపెనీ, నీతో మెటల్ ప్రాంతం, ఇందు ఆయిల్ కంపెనీ, శాంతినగర్, రవి బిల్లియంట్ స్కూల్, కన్యకా పరమేశ్వరి స్వామి టెంపుల్ ప్రాంతం, హోండా షోరూం, బిజెపి ఆఫీస్ ప్రాంతం, గంగోత్రి ఇండస్ట్రియల్ ఏరియా, అమ్మ గార్డెన్, హైదరాబాద్ కేఫ్



ప్రాంతం, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు మురళి హోటల్ ఫీడర్, దుర్గామాత ఫీడర్, న్యూ సిటిజన్ కాంట, శ్రీరామ్నగర్, నేతాజీ నగర్ ఫీడర్ పరిధిలోని మురళి హోటల్, బండారి ప్లాస్టిక్, మహాలక్ష్మి కంపెనీ, క్వీన్ ఫంక్షన్ హాల్, ఇండోర్ స్టేడియం, ఎలక్ట్రో ఫ్లో, కలకత్తా ప్లాస్టిక్, సాయిబాబా నగర్, సిటిజన్ కాంట, అనుష ఆయిల్ కంపెనీ, డుక్కీస్ చాక్లెట్, వి ఎం ఎల్ ఫర్నిచర్, సూర్య ప్రకాష్ కాంప్లెక్స్, గోవింద్ ఆయిల్, ఓల్డ్ మజీద్, కొత్త రి ప్లాస్టిక్, తిరుపతి రబ్బర్, డెక్కన్ రబ్బర్, ఐష్టా ప్లాస్టిక్, హైదరాబాద్ గ్లాస్ కంపెనీ, నేతాజీ నగర్, శ్రీరామ్నగర్, సోనా సేల్స్, పవర్ మ్యాక్స్, బాబా కంటైనర్ ప్రాంతాలు

**మైలార్ దేవుపల్లి లో...**

మైలార్దేవ్పల్లి సెక్షన్ పరిధిలోని పల్లె చెరువు ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పల్లె చెరువు, తమిళ బస్తి పారిశ్రామిక వాడ, రీగల్ గార్డెన్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సుభాన్ కాలనీ ఫేస్ -1, మిలాన్ కాలనీ, అనిమల్ గార్డెన్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**షాపూర్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మర్మాత్తుల నిమిత్తం ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నానాజీ పూర్ ఏజీఎల్ ఫీడర్, ఐడిఏ 24 గంటల నానాజీ ఫీడర్ పరిధిలోని రాయన్నగూడ, నానాజీపూర్, ఫామ్ హౌస్ లో, మల్కారం ఫామ్ హౌస్ లు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వర్ధమాన్ కాలేజీ ఫీడర్, కాచారం ఫీడర్ పరిధిలో వర్ధమాన్ కాలేజ్, హాస్టల్, కాచారం గ్రామం ప్రాంతాలలో చెట్ల కొమ్మలు తొలగించటం, నిర్వహణ కోసం సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ

**యోగ -- ఆరోగ్యానికి, ఏకాగ్రతకు, ఆనందానికి మార్గం**

**హైదరాబాద్, జూన్ 20(ప్రభాత ఉదయం)**






అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఉదయం తెలంగాణ పోలీస్ అకాడమీ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో భారీ స్థాయిలో యోగ , ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్ చూచనల మేరకు ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీలు, ట్రైనీ ఎక్సైజ్ ఎస్ఐలు, వివిధ ఇన్-సర్వీస్ కోర్సుల శిక్షణార్థులు, డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, ఇండోర్ మరియు ఔట్‌డోర్ ఫ్యాకల్టీ సభ్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.యోగ శిక్షకుల ఆధ్వర్యంలో సాధఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు శ్రీనివాసన్, శ్రావణ్ కుమార్, ప్రియాంక యోగా మరియు ధ్యానం యొక్క ప్రాముఖ్యతను వివరించి, వివిధ యోగాసనాలు, శ్వాసాభ్యాసాలు, ధ్యాన విధానాలను అందరితో కలిసి సాధన చేయించారు.ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు హాజరయ్యారు. గత 30 సంవత్సరాలుగా యోగా సాధన చేస్తున్న ఆయన యోగా అంశంపై ఒక పుస్తకాన్ని కూడా రచించారు."30 సంవత్సరాలుగా యోగా సాధనను ఒక్కరోజు కూడా మానలేదు"

ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తాను గత 30 సంవత్సరాలుగా నిరంతరంగా యోగా సాధన చేస్తున్నానని, తన కుటుంబ సభ్యులను కూడా యోగా సాధకులుగా తీర్చిదిద్దానని తెలిపారు.

యోగ , ధ్యానం ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెరుగుతాయని పేర్కొన్నారు. మనస్సు, శరీరం, ఆత్మ మధ్య సమన్వయం ఏర్పడి ఆనందకరమైన జీవనం సాధ్యమవుతుందని వివరించారు.

**పోలీస్ సిబ్బందికి యోగా ఎంతో అవసరం**

పోలీస్ శాఖలో 24 గంటలూ ప్రజాసేవలో నిమగ్నమై ఉండే అధికారులు, సిబ్బందికి యోగా ఎంతో ఉపయోగకరమని వెంకటేశ్వర్లు తెలిపారు. ఒత్తిడి, మానసిక ఆందోళనలను తగ్గించి శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.

**శీర్షాసనంతో ఆకట్టుకున్న డిప్యూటీ డైరెక్టర్**

కార్యక్రమంలో భాగంగా 61 సంవత్సరాల వయస్సులో కూడా డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు శీర్షాసనం సహా పలు కఠినమైన యోగాసనాలను ప్రదర్శించి ట్రైనీలకు స్ఫూర్తినిచ్చారు. క్రమశిక్షణతో యోగా సాధన చేస్తే వయస్సుతో సంబంధం లేకుండా ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండవచ్చని తన ప్రదర్శన ద్వారా చాటి చెప్పారు.ఈ కార్యక్రమం లో యోగ శిక్షకులకు డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తను రాసిన యోగ బుక్, తో పాటు అకాడమీ మెమెంటో బహుకరించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్లు రాంబాబు, శ్రీనివాస రెడ్డి, భరత్, వేముల శ్రీనివాసరావు నరహరి, డీఎస్పీలు జ్ఞానేందర్ రెడ్డి, ఆదూరి శ్రీనివాసరావు, సందీప్ రెడ్డి, భాస్కర్, రామారావు, రవీందర్ రాజు, కృష్ణ,తోట శ్రీనివాసులు తిరుపతి, జగదీష్ తదితరులు, ఇండోర్ , ఔట్‌డోర్ ఫ్యాకల్టీ సభ్యులు, శిక్షణార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

"యోగను జీవితంలో భాగం చేసుకుందాం -- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుదాం" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# బీఎల్ఓలు,బీఎల్ఏలు అందరు కలిసి బాధ్యతతో పనిచేయాలి

**బీఎల్ఓ,బీఎల్ఏలకు ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమం..**

**రాజేంద్రనగర్,జూన్20(ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ తహశీల్దార్ బొమ్మ రాములు ఆధ్వర్యంలో బూతు లెవల్ అధికారులు,బూతు లెవల్ ఏజెంట్స్ లకు,బిఎల్ఓ సూపర్ వైజర్లకు రాజేంద్రనగర్ లోని మండల స్థాయి మాస్టర్ ట్రైనర్స్ లతో ప్రత్యేక సమగ్ర సవరణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక సమగ్ర సవరణను ఉద్దేశించి మాట్లాడుతూ..బీఎల్ఓలు,బీఎల్ఏలు అందరు కలిసి బాధ్యతతో పనిచేయాలని,నిజమైన ఓటరు ఎక్కడ తొలగిపోకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ప్రతి ఇంటికి,ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారం అందేటట్లు బీఎల్ఓ,బీఎల్ఏలు చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దారు నవత,మాస్టర్ ట్రైనర్స్ లాలయ్య,రవికాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# వర్షాలతో అనేక ఇక్కట్లు పడుతున్న ప్రజలు..

**టీడీపీ సీనియర్ నాయకులు ఉష్కమూరి విజయకుమార్**

**రాజేంద్రనగర్,జూన్20(ప్రభాత ఉదయం)**



వర్షాకాలం వస్తే మైలార్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మీగూడ విలేజ్ టెలిఫోన్ కాలనీలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,సమస్యకు పరిష్కారం చూపాలని ఎవరిని కోరినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని టీడీపీ సీనియర్ నాయకులు ఉష్కమూరి విజయకుమార్ అన్నారు.ఈ మేరకు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వర్షాకాలం వస్తే మొత్తం డ్రైనేజ్ వాటర్ మీద ఉన్న బస్తీలు నిత్య కాలనీ,వాంబే కాలనీ,ఆర్జీకే,వాసవి కాలనీ,వాసవి కాలనీ,బృందావన్ కాలనీ అన్ని బస్తీలు డ్రైనేజీ వాటర్ వచ్చి చెరువులాగా మారుతుందన్నారు.వచ్చే వర్షాకాలం విపరీతంగా వర్షం నీరు,డ్రైనేజీతో కాలనీవాసులు విపరీతంగా ఇబ్బంది పడుతున్నారన్నారు.రోగాలు వ్యాపించి హాస్పిటల్ పాలు అవుతున్నారన్నారు.తక్షణమే అధికారులు,నాయకులు సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.స్థానిక ఎమ్మెల్యేకు ఎన్ని వినతులు ఇచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు.

# విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20(ప్రభాత ఉదయం):**



విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు కృషి చేయలని హెచ్ఎం రేవతి అన్నారు. ధరూర్ మండలంలోని జాంపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో విద్యార్థుల హాజరు, బేసిక్స్(చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు), విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు. విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడేలా ప్రోత్సహించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతతో, శుభ్రంగా ఉండాలని తల్లిదండ్రులు సూచించారు. సమావేశంలో హెచ్ఎం రేవతి, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజీ మార్గంలో కేసుల పరిష్కారం ఉత్తమం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20(ప్రభాత ఉదయం)**



ఏళ్లుగా పరిష్కారం కానీ వివిధ రకాల కేసుల్లో ఇబ్బందులు పడుతున్న కక్షిదారులకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడమే ఉత్తమ మార్గమని గద్వాల కోర్టు మొదటి అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి రవికుమార్ పేర్కొన్నారు. గద్వాల కోర్టు ఆవరణలో శనివారం హైకోర్టు, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుల్లో సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న కేసులను పరస్పర రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఒక సమర్థవంతమైన వేదికగా పనిచేస్తోందన్నారు. కక్షిదారులు సమయం, ధనం, శ్రమను ఆదా చేసుకోవడంతో పాటు దీర్ఘకాలిక న్యాయ వివాదాలకు ముగింపు పలికి ప్రశాంతమైన జీవితం గడపడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాత కేసులు పరిష్కారం కావడం ద్వారా న్యాయ వ్యవస్థపై ప్రజల కు విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా వివిధ కారణాల వల్ల విచారణ కొనసాగుతున్న కేసులు కూడా లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం పొందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మోటార్ ప్రమాద పరిహార కేసులు, బ్యాంకు రుణాల వసూళ్ల కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు, తదితర సంబంధించి జిల్లా వ్యాప్తంగా మొత్తం 7046 కేసులను పరిష్కరించినట్లు వివరించారు. భవిష్యత్తులో కూడా ప్రజలు రాజీ కాగల కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్ దుర్గా, అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహులు, న్యాయవాదుల బృందం, సీఐలు, ఎస్సైలు, పోలీసు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ సర్కార్

**గద్వాల బిఆర్ఎస్ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ధ్వజం**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20(ప్రభాత ఉదయం):**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా వెన్నుపోటు పొడిచిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందని గద్వాల నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం గద్వాల జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు "అన్ని పంటలు ప్రభుత్వం ఎందుకు కొనదు?" అని ప్రశ్నించిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక ఎందుకు చేతులెత్తేస్తున్నారని నిలదీశారు. పంటల కొనుగోలుపై సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని సాకుగా చూపిస్తూ రైతుల గొంతు కోస్తున్నారని ఆరోపించారు. మే 25న "కేంద్రం మెడలు వంచి పంటలు కొనుగోలు చేయిస్తాం" అని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి, ఆ హెచ్చరికను ఎందుకు తుంగలో తొక్కారని ప్రశ్నించారు. ఢిల్లీ చుట్టూ 71 సార్లు యాత్రలు చేసిన ముఖ్యమంత్రి, రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక్కసారైనా ప్రస్తావించకపోవడం వెనుక కేంద్రంలోని బిజెపితో ఉన్న లోపాయికారి ఒప్పందాలే కారణమని విమర్శించారు.రైతు కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన 'రైతు బీమా' పథకానికి కనీసం ప్రీమియం డబ్బులు కూడా కట్టలేని దివాళా తీసిన స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. సకాలంలో విత్తనాలు అందించక, ఎరువుల కోసం యాప్‌ల పేరుతో ఇబ్బందులు పెడుతూ, కరెంట్ కోతలతో అష్టకష్టాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టపడి పండించిన ధాన్యానికి కేంద్ర కోటాల పేరుతో పరిమితులు విధించి, రైతులను మార్కెట్ దయాదాక్షిణ్యాలపై వదిలేయడం దుర్మార్గమన్నారు.ఈ నెల 30 లోగా పెండింగ్‌లో ఉన్న మూడు విడతల రైతుభరోసా బకాయిలు రూ.16,545 కోట్లు వెంటనే విడుదల చేయాలి అని,కేంద్రం కోటాలతో సంబంధం లేకుండా రైతులు పండించిన ప్రతి చివరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి అని లేకపోతే రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఉధృత ఉద్యమం చేపడుతుందని బాసు హనుమంతు నాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర రెడ్డి, జీ.రాఘవేంద్ర రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బీచుపల్లి, సూర్య గౌడ్, రాజారెడ్డి, మోనేష్, సోమశేఖర్ రెడ్డి, శ్రీరాములు, చక్రీధర్ రెడ్డి, తిమ్మప్ప గౌడ్, లక్ష్మారెడ్డి, వీరేష్ గౌడ్, సురేష్, గోనుపాడు మాలిక్, రమేష్, డ్యామ్ శ్రీను, జగదీశ్, రజిని బాబు, నరసింహులు, వెంకటేష్, మహేష్, వీరేష్, రవి, మోహన్ మరియు ఇతర బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈడిగొనిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 'అక్షరాభ్యాసం'

**ఉదారతను చాటుకున్న శ్రీ రవీంద్ర పాఠశాల- పూర్వ విద్యార్థులు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20(ప్రభాత ఉదయం):**



గద్వాల మండలం ఈడిగోనిపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ లో శనివారం 'అక్షరాభ్యాసం' కార్యక్రమం నిర్వహిచారు. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ఏర్పాటు చేసిన వెల్కమ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాల 1988-89 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఉదారత చాటుకున్నారు. తమ సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులు,పలకలు మరియు బలపాలు తదితర సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, తాము చదువుకున్న పాఠశాలలోని చిన్నారులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. చిన్నారులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు తోడ్పాటునందించడం ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. విద్యార్థులంతా చదువులో రాణించి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు హెచ్.కె. బషీర్ అహ్మద్, రవి కుమార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గద్వాల మున్సిపల్ షాపుల టెండర్లను రద్దు చేసి రీ-టెండర్ నిర్వహించాలి

**అధికార పార్టీ కౌన్సిలర్లు, కమిషనర్ కుమ్మక్కై ఇళ్లలోనే షెడ్యూల్ తయారీ**

**117 మందిలో 60 మంది టెండర్ దారుల అక్రమ తొలగింపు -- మున్సిపల్ చరిత్రలోనే అత్యంత దారుణం**

**మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొట్టేలా వ్యవహరిస్తే ఊరుకునేది లేదు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20(ప్రభాత ఉదయం):**



గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని దుకాణాల (షాపుల) కేటాయింపు కోసం నిర్వహించిన టెండర్ ప్రక్రియలో అక్రమాలు చోటు చేసకున్నాయని, తక్షణమే ఈ టెండర్లను రద్దు చేసి కొత్తగా రీ-టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బిజెపి నాయకులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏఓ భూపాల్ రెడ్డి కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, నాయకులు బలిగేర శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికుమార్ ఎక్బోటే, శ్యామ్ రావు తదితరులు మాట్లాడుతూగద్వాల మున్సిపల్ అధికారులు, అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై టెండర్ ప్రక్రియను తమ ఇష్టారాజ్యంగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. షాపుల టెండర్ కోసం మొత్తం 117 మంది మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకుంటే, అందులో దాదాపు 60 మంది టెండర్ దారులను ఎలాంటి సరైన కారణం లేకుండా, ఏకపక్షంగా తొలగించారని ఆరోపించారు. గద్వాల మున్సిపాలిటీ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా అభ్యర్థులను తొలగించడం ఇదే మొదటిసారి అని అన్నారు. అధికార పార్టీకి చెందిన కొందరు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ కలిసి టెండర్ షెడ్యూల్‌ను ప్రభుత్వ కార్యాలయంలో కాకుండా, తమ సొంత ఇళ్లలో కూర్చొని తమకు అనుకూలంగా తయారు చేసుకున్నారని ఆరోపించారు. ప్రజలకు గానీ, స్థానిక వ్యాపారులకు గానీ ఎవరికీ తెలియని, చలామణిలో లేని ఏదో ఒక చిన్న పేపర్‌లో టెండర్ ప్రకటన ఇచ్చి అత్యంత రహస్యంగా ఈ ప్రక్రియను ముగించే ప్రయత్నం చేశారన్నారు. మున్సిపాలిటీకి పాత బాకీలు ఉన్నాయా లేదా అని నిర్ధారించే కనీస 'నో డ్యూ సర్టిఫికెట్' నిబంధనను కూడా టెండర్ షెడ్యూల్‌లో చేర్చకుండా, తమ అనుకూల వర్గానికి లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కారు అని ఆరోపించారు. "ఈ టెండర్ ప్రక్రియ వల్ల గద్వాల మున్సిపాలిటీకి రావలసిన భారీ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడుతోంది అని, ప్రభుత్వ ఖజానాను లూటీ చేస్తూ, స్థానిక వ్యాపారుల పొట్టకొట్టేలా సాగుతున్న ఈ ఏకపక్ష వైఖరిని బీజేపీ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది అని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ టెండర్లను రద్దు చేయాలి అని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కుమ్మరి శీను, శాలన్న, బిజెపి పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పీజీ సెంటర్‌లో విజయవంతమైన ఉద్యోగమేళా

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20(ప్రభాత ఉదయం):**

గద్వాలలోని ప్రభుత్వ పీజీ కళాశాలలో శనివారం అన్నపూర్ణ ఫైనాన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహించారు. ఈ ఉద్యోగాల మేళాలో ఎంబీఏ, ఎం కామ్ డిపార్టుమెంటు విద్యార్థులు దాదాపుగా 25 మంది పాల్గొనగా, వీరిలో 11 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపిక కాని విద్యార్థులు నిరాశ చెందకుండా మరింత పట్టుదలతో శ్రమిస్తే మరిన్ని అవకాశాలు వస్తాయని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. రాబోయే కాలంలో మరిన్ని కంపెనీలు, సంస్థలు ఉద్యోగాల నియామకాల కోసం పీజీ సెంటర్ కు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ అధ్యాపకులు డాక్టర్ రవి షరీన్, ఎండి రఫీ, ఎం.కామ్ అధ్యాపకులు వంగూరి గణేష్, డాక్టర్ కే మహేందర్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొన్నకల్ గ్రామంలో ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ

**కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి క్రీడ వ్యవహారాల సలహాదారు ఒలంపిక్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ పార్లమెంట్ ఏపీ జితేందర్ రెడ్డి**

**మహబూబ్ నగర్, జూన్ 20(ప్రభాత ఉదయం)**





మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామము మా మిత్రుడు దోనూరు నాగార్జున రెడ్డి మాజీ ఎంపీపీ దోనూరు భాగ్యమ్మ గార్ల పుత్రులు,కోడళ్ళు దోనూరు సంధ్య అనిల్ కుమార్ రెడ్డి దోనూరు శరణ్య రాఘవేందర్ రెడ్డి పాశ్యత దేశం అమెరికా లో వృత్తిరీత్యా ఉద్యోగంలో అక్కడ సెటిలై ఉన్నారు మాతృభూమి అయినాఈ దేశంపై ప్రేమతో పుట్టిన గడ్డను పులకింపజేసే విధంగా సొంత గ్రామంలో గ్రామ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని వారికున్న సంకల్పం అభయాంజనేయ స్వామి ఏకశిలా శిల్పముతో నిర్మితమైన విగ్రహం అత్యంత వైభవంగా శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్యులు హంపి విరుపాక్ష విద్యారణ్య మహాసంస్థానము శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ గారి కరకమలముల చేత యంత్ర ప్రతిష్ట మహోత్సవము 18 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట చేయడమైనది ఈ మూడు రోజుల ప్రోగ్రాం లో వాస్తు శిల్పి శ్రీ ప్రవీణ్ అయ్య గారి సూచనల మేరకు కర్నూలు రాజేష్ శర్మ ల బృందం జే యాగాలు సాంస్కృతిక కార్యక్రమాలు స్వామి ఆధ్యాత్మిక ప్రవచనాలు సందేశాలతో పొన్నకల్ గ్రామాన్ని పులకింపజేశారు నాగార్జున రెడ్డి సోదర సోదరీమణులు వారి కుటుంబ సభ్యులు దగ్గరుండి వారి కుటుంబ పెద్ద దోనోరి వెంకటరామిరెడ్డి గారు పేరు ఎల్లవేళలా గ్రామస్తులు కొనియాడేటట్లు వారి మన మనమళ్ళ సూచనతో కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగినది గ్రామానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు జిల్లా నలుమూలల నుండి వచ్చిన వారి శ్రేయోభిలాషులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు రాకతో పొన్నకల్లో ఆల్లాదకరమైన వాతావరణం నిండియున్నది వచ్చిన అతిథులందరూ తీర్థ ప్రసాదములతో పాటు అన్న ప్రసాదములు స్వీకరించి నారునాగార్జున రెడ్డి , ప్రజా ప్రతినిధులకు అతిథులందరికీ శాలువాలతో సన్మానం చేసినారు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి క్రీడ వ్యవహారాల సలహాదారు ఒలంపిక్ రాష్ట్ర అధ్యక్షులు మాజీ పార్లమెంట్ ఏపీ జితేందర్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమా నిర్వాహకులు నాగార్జున రెడ్డి ని అభినందనలు తెలిపిన వారిలో బురుజు రాజేందర్ రెడ్డి , గ్రామ సర్పంచ్ మహమూద్ , సీనియర్ నాయకులు మూలమల్ల భీమిరెడ్డి , నాటవెల్లిసర్పంచ్ ఎద్దుల కృష్ణయ్య ,పిఆర్ ఇంజనీర్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ కారెడ్డిరవీందర్ రెడ్డి నాయకుడు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు,